# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

మంగళవారం 3 సెప్టెంబర్ 2024 పేజీలు 8


మల్లంపేట్-కాజీపల్లి సరిహద్దులో వరద కాలువను పరిశీలిస్తున్న అధికారులతో స్థానికులు..





మీడియాతో ఇరిగేషన్ ఏఈ సారా..

# భారీ వర్షాలతో... కబ్జాల గుట్టు రట్టు...

- కాజీపల్లి ఇందిరమ్మ పట్టాలకు కేటాయించింది 10 ఎకరాలు.. కబ్జాకు గురైంది 26 ఎకరాలు..
- కాజీపల్లి సర్వే నెంబర్ 181 ప్రభుత్వ భూమి 1540 ఎకరాలు..
- సర్వే నెం.181 మీదుగా కత్వ చెరువుకు ప్రవహించే నాలా ఆక్రమణకు గురైనట్లు అధికారుల గుర్తింపు..
- దుండిగల్- కాజీపల్లి రెవెన్యూ అధికారుల నిర్వాకం నాలా కబ్జాను పట్టించుకోని "తహశీల్దార్‌లు..
- రెండు రోజులుగా మున్సిపల్, ఇరిగేషన్, "హైడ్రా" అధికారులతో పాల్గొన్నని దుండిగల్ రెవెన్యూ..
- కట్టుకాలువల కబ్జాలపై రెవెన్యూ నిర్లక్ష్యం ఉన్నట్లు భావించిన హైడ్రా, నీటిపారుదల శాఖ..
- చెరువుల్లోకి స్వచ్ఛమైన నీరు ప్రవహించేలా నాలా అనుసంధానంపై స్థానికుల డిమాండ్..
- సరిహద్దు నాలా కబ్జాను తొలగించి పాత నాలాను పునరుద్ధరిస్తామని ఇరిగేషన్ ఏఈ వెల్లడి..
- బౌరంపేట్ నుండి కత్వ చెరువుకి వచ్చే మరో నాలా ఆక్రమణలో ఓ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నిర్వాకం..

### మల్లంపేట్-కాజీపల్లి సరిహద్దు నాలా ఆక్రమణని.. ఇరిగేషన్ "హైడ్రా" అధికారుల పరిశీలన..

రెండు జిల్లాల సరిహద్దులో ఉన్న ప్రభుత్వ భూములు, చెరువు కట్టుకాలువల ఆక్రమణపై రెండు వైపులా రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమే ఉందని స్పష్టమవుతుంది..! మల్లంపేట్ మత్స్యకారుల ఫిర్యాదులతో గత రెండు రోజులుగా "పెన్ పవర్" దినపత్రికలో వస్తున్న వార్తా కథనాలతో "హైడ్రా" ఇరిగేషన్ అధికారుల పరిశీలనతో తేటతెల్లం అయింది.. భారీ వర్షాలతో కబ్జాల గుట్టు రట్టు అయింది.. కాజీపల్లి రెవెన్యూ అధికారుల నిర్వాకం బట్టబయలు అయింది.. కాజీపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.181 ప్రభుత్వ భూమి మొత్తం 1540 ఎకరాలు.. అందులో 10 ఎకరాలు ఇందిరమ్మ ఇండ్ల పట్టానులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోనే కేటాయించారు.. దీనిని అడ్డు పెట్టుకుని..!కాజీపల్లి సర్వే నెం.181 ప్రభుత్వ స్థలం మూడింతలు కబ్జాకు గురవుతుంటే "తిలాపాపం తలాపిడికెడు" అన్న చందంగా రెవెన్యూ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించారని సోమవారం అధికారుల పరిశీలనలో తేటతెలం అయింది.. ఇంత జరుగుతున్నా, దుండిగల్ రెవెన్యూ అధికారులు హైడ్రా, ఇరిగేషన్ అధికారుల పర్యటనలో పాల్గొనక పోవడం పలు అనుమానాలను రేకెత్తిస్తుంది.. మల్లంపేట్-కాజీపల్లి సరిహద్దులో వరదకాలువ కబ్జాలో కాజీపల్లికి చెందిన పలువురు ప్రముఖ విలేఖరుల బహుళ అంతస్తుల ఇండ్లు ఉన్నట్టు సమాచారం..?

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 2:

-2లో



నాలా ఆక్రమణలను పరిశీలిస్తున్న హైడ్రా, ఇరిగేషన్ అధికారులు..



# భారీ వర్షాలతో వాటిల్లిన నష్టాన్ని.. జాతీయ విపత్తుగా పరిగణించాలి


### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి..

- ప్రస్తుత వర్షాలు, వరదలతో జరిగిన నష్టం,సహాయక చర్యలపై ఉన్నతస్థాయి సమావేశంలో సీఎం సమీక్ష..
- చేపట్టాల్సిన సహాయక చర్యలపై అధికారులకు తగిన సూచనలు చేసిన ముఖ్యమంత్రి..
- వరద నష్టంపై కేంద్రానికి సమగ్రమైన నివేదిక సమర్పించాలని ఆదేశాలు..
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరుతూ లేఖ..
- ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట్ నష్టంపై కేంద్రానికి నివేదిక..



**హైదరాబాద్, పెన్ పవర్, సెప్టెంబర్ 2:** భారీ వర్షాలు, వరదల కారణంగా వాటిల్లిన నష్టాన్ని జాతీయ విపత్తుగా పరిగణించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత వర్షాలు, వరదల కారణంగా వాటిల్లిన నష్టం, సహాయక చర్యలపై సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.. తక్షణం చేపట్టాల్సిన సహాయక చర్యలపై అధికారులకు ఆయన తగిన సూచనలు చేశారు.. వరద నష్టంపై కేంద్రానికి సమగ్రమైన నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.. ఈ సందర్భంగా పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని

-3లో



GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
TOWN PLANNING SECTION - CIRCLE NO. 26 – GAJULARAMARAM

To
Sri A Satish,
H.No.5-28-390/A,
Pushpagiri Basthi,
Alluri Seetha Rama Raju Street,
Sai Baba Nagar, Suraram Colony,
Quthbullapur, 500055.

Lr No. 169/TPS/C-26/KZ/GHMC/2024, dated 17-08-2024. / 444

Sub: GHMC – Town Planning Section – Circle No. 26 – Gajularamaram – Request for taking against the illegal construction of shed for commercial shutters opposite to Plot No.238, Road No.4, Mithila Nagar, Gajularamaram – Furnishing of information – Regarding.

Ref: Your representation dated 12-08-2024 filed under Prajavani.

<><><>

With reference to the subject cited it is to inform you that you have filed a representation under Prajavani, wherein requested to take action over the illegal encroachment of Nala by erecting asbestos sheets at Subhash Nagar Last Bus Stop, Jeedimetla, Quthbullapur.

In this connection inspected the location and observed that the unauthorised erection of shed for commercial shutters, for which this office has already issued show cause notice and speaking order to the owner / occupier and after completion of notice period, the matter will be referred to the Special Task Force Team for taking up of demolition.

This is for your kind information.

Yours faithfully,

17/8

Deputy Commissioner
Circle-26, KZ-GHMC
17/08/24 17/8/2024

# ప్రజావాణి ఫిర్యాదులపై..! టౌన్‌ప్లానింగ్ అత్యుత్సాహం..

### జీహెచ్ఎంసి సర్కిల్-26 పట్టణ ప్రణాళిక బాధ్యతా రహితంగా సమాధానం..

- గాజులరామారం- కుత్బుల్లాపూర్ జంట సర్కిల్‌లో టౌన్‌ప్లానింగ్ నిర్లక్ష్య వైఖరి..
- ప్రజావాణి ఫిర్యాదు దారులను.. పక్కదారి పట్టించే విధంగా సమాధానం..
- ఒక సర్కిల్‌లో వివరణకై ఫిర్యాదు చేయగా..! మరో సర్కిల్‌లో సమాధానం ఇచ్చారని ఆరోపణలు..
- సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం జీహెచ్ఎంసి సర్కిల్-26లో అబాసు పాలవుతుంది..
- గాజులరామారం టౌన్‌ప్లానింగ్ తీరుపై సర్వత్రా విమర్శల వెల్లువ..
- అక్రమ కట్టడాలపై.. టాస్క్ ఫోర్స్ చర్యల పేరిట.. ముడుపులకే ప్రాధాన్యత.

-4 లో

### పంట ఆగమాగం.. చెరువులను
# తలపిస్తున్న పొలాలు



రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు పంటలు ఆగమైనయ్. సుమారు 5 లక్షల ఎకరాల్లో పంట నీట మునిగినట్టు అధికారులు అంచనా వేస్తున్నరు. చెరువులు,

-3 లో

# భారీ వర్షాలతో.. కబ్జాల గుట్టు రట్టు..





## "హైడ్రా", ఇరిగేషన్ అధికారులతో.. బీజేపీ నేతలు కట్టుకాలువల పరిశీలన..

మల్లంపేట్ కత్వ చెరువు లేక్ఐడి నెం.2830 విస్తీర్ణం 130 ఎకరాల పై చిలుకే ఉంటుంది.. చెరువులు కబ్జా చేయాలనే ఉద్దేశంతో కొన్ని బడా నిర్మాణ సంస్థలు..! ముందుగా కట్టుకాలువలను పథకం ప్రకారమే చెరువులోకి నీళ్ళు రాకుండా చేసే ప్రయత్నమే వరద కాలువల ఆక్రమణ.. చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా బీజేపీ ఉద్యమం చేస్తున్న విషయం తెలిసిందే.. సోమవారం మల్లంపేట్ కత్వ చెరువుకు కాజీపల్లి అటవీప్రాంతం మీదుగా వచ్చే వరద కాలువ..! బౌరంపేట్ నుండి సర్వే నెంబర్ 166 మీదుగా ప్రవహించే నేరెళ్ళ నాలను దారిమళ్ళించి సదరు నాలా స్థలంలో భారీ నిర్మాణం చేపట్టడాన్ని హైడ్రా, ఇరిగేషన్ అధికారులు గుర్తించారు..! మల్లంపేట్ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ (విజయలక్ష్మి విల్లాస్) అక్రమ విల్లాల నిర్మాణాలతో..! కత్వ చెరువులోకి వర్షపు నీరు నాలాల నుండి నీరు రాకపోవడంపై "హైడ్రా టీమ్", నీటిపారుదల శాఖ అధికారులు ఏఈ సార, మల్లంపేట బౌరంపేట ప్రజలతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు..

- మొదటి పేజి తరువాయి

దుండిగల్–కాజీపల్లి మండలంలో హైడ్రా, ఇరిగేషన్ అధికారుల పర్యటనలో కీలక కబ్జాలు వెలుగులోకి వచ్చాయి.. మరోవైపు భారీ వర్షాలకు మల్లంపేట్ కత్వ చెరువు లేక్ఐడి నెం.2830 చెరువుకు నీళ్ళు రాకుండా రెండు ప్రధాన కట్టుకాలువలు కబ్జాకు గురైనట్లు "హైడ్రా", నీటిపారుదల అధికారులు సోమవారం సందర్శనలో గుర్తించారు.. వివరాల్లోకి వెళ్ళితే..! మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలం మల్లంపేట్ గ్రామ పరిధిలోని కత్వ చెరువుకి బౌరంపేట్ మీదుగా నేరెళ్ళ కట్టుకాలువ..!మల్లంపేట్–కాజీపల్లి నడుమ మరొక కట్టుకాలువ ప్రధానమైనవి..!కాగా బౌరంపేట్ నుండి వచ్చే కట్టుకాలువను ఓ నిర్మాణదారుడు కబ్జాచేయగా..! కాజీపల్లి ఫారెస్ట్ మీదుగా కత్వ చెరువుకు వచ్చే వరద కాలువను కబ్జా చేసి సుమారు 30–40 అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు హైడ్రా,ఇరిగేషన్ అధికారులు గుర్తించారు.. తాత్కాలికంగా సదరు నాలాను ఆదివారం మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు ఇటాచ్చీతో, కత్వ చెరువులోకి నీటిని మళ్ళించారు.. అయితే కాజీపల్లికి చెందిన కొందరు కబ్జాదారులు ఆదివారం రాత్రి, తాత్కాలికంగా తవ్విన నాలాను కూడా, ధ్వంసం చేశారని ఇరిగేషన్ ఏఈ సారా సోమవారం మీడియాతో ప్రస్తావించారు.. మత్స్యకారుల ఫిర్యాదుతో సోమవారం, ఇరిగేషన్ ఏఈతో కలిసి "హైడ్రా టీమ్" మల్లంపేట్, బౌరంపేట్, బాచుపల్లి వాసవి కన్‌స్ట్రక్షన్ ఆక్రమణలను పరిశీలించారు.. మల్లంపేట్–కాజీపల్లి నడుమ ఉన్న వరద కాలువపై ఉన్న కబ్జాలను తొలగించి, పాత కట్టుకాలువను పునరుద్ధరిస్తామని, కాజీపల్లి,దుండిగల్ తహశీల్దార్‌ల సమన్వయంతో చర్యలు చేపట్టనున్నట్లు, ఇరిగేషన్ ఏఈ సారా పేర్కొన్నారు..

## కోమటికుంట కబ్జాలో వాసవి కన్‌స్ట్రక్షన్..!

బాచుపల్లి మండలంలోని కోమటి కుంట చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ కబ్జాచేసి "వాసవి కన్‌స్ట్రక్షన్" 8, 9 బ్లాక్‌లు నిర్మిస్తున్నట్టు బీజేపీ నేత ఆకుల సతీష్ ఫిర్యాదుతో సోమవారం హైడ్రాటీమ్, ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు..ఇరిగేషన్ ఏఈ, బాచుపల్లి ఎల్లమ్మకుంట చెరువు మత్తడి ఆక్రమణపై నీళ్లు వెళ్లే విధంగా మున్సిపల్ అధికారులతో కలిసి చర్యలు తీసుకోవడం జరిగిందని, సతీష్ తెలిపారు..ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల సతీష్, ఎంబరి ఆంజనేయులు, పీసరి కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అరుణ్ రావు, ఎల్ల స్వామి, శ్రీనివాస్ గౌడ్, గాండ్ల శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్ ,రాజు తదితరులు పాల్గొన్నారు..

## కత్వ చెరువులో విజయలక్ష్మి విల్లాలు..

మల్లంపేట్ కత్వ చెరువులో అక్రమంగా నిర్మించిన లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ విల్లాలను సోమవారం హైడ్రా, ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు.. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో పలు డూప్లెక్స్ నిర్మాణాలు, చెరువులో ప్రహరీగోడ నిర్మాణం ఉన్నట్లు గుర్తించారు.. కత్వ చెరువుకు గత వైభవాన్ని కల్పించేందుకు, చెరువులు, నాలాల ఆక్రమణల కూల్చివేతలపై హైడ్రా దృష్టి సారించిందని బీజేపీ నేత ఆకుల సతీష్ పేర్కొన్నారు.. కత్వ చెరువుకు బౌరంపేట్ సర్వే నెంబర్ 166 మీదుగా ప్రవహించే నేరెళ్ల వాగు ఇసుక డబ్బుల వద్ద ఆక్రమణకు గురై..! చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని పరిశీలించారు.. నేరెళ్ల వాగు ఐదు కిలోమీటర్ల పొడవును త్వరలోనే జాయింట్ సర్వే నిర్వహించి, నాలా పునరుద్ధరణకు అధికారులు సిద్ధమవుతున్నారు..

## నాలా కబ్జాకు కాజీపల్లి రెవెన్యూ నిర్లక్ష్యం..

ముఖ్యంగా కాజపల్లి సర్వే నెంబర్:181లో 1540 ఎకరాలు ప్రభుత్వం భూమి ఉంది.. ఫారెస్ట్ మీదుగా మల్లంపేట కత్వచెరువులోకి వచ్చే స్వచ్ఛమైన త్రాగునీటి వరద కాలువను పూడ్చేసి, నాలాపై అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు.. నాలను కూడా ఆక్రమించడంతో చెరువులోకి నీళ్ళు రాకపోవడంపై హైడ్రా అధికారులు, ఇరిగేషన్ ఏఈ సార, బీజేపీ నేత ఆకుల సతీష్, మల్లంపేట బౌరంపేట ప్రజలు ఏంబారి ఆంజనేయులు, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గాండ్ల శ్రీనివాస్, అరుణ్ రావు, శ్రీనివాస్ గౌడ్, ఎల్ల స్వామి తదితరులు పాల్గొని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.. జిన్నారం, దుండిగల్ అధికారులతో జాయింట్ సర్వే నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు..



బాచుపల్లి వాసవి కన్‌స్ట్రక్షన్‌లో హైడ్రా, ఇరిగేషన్ అధికారుల పరిశీలన..



బౌరంపేట్ నేరెళ్ళ నాలాపై అక్రమ నిర్మాణం.. నాలా మరోచోటికి దారి మళ్ళింపు..



సర్వే నెంబర్ 166 లో ప్రవహించే కట్టుకాలువను పరిశీలిస్తున్న అధికారులు

# భారీ వర్షాలతో వాటిల్లిన నష్టాన్ని.. జాతీయ విపత్తుగా పరిగణించాలి..







- మొదటి పేజి తరువాయి

వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరుతూ లేఖ రాశారు. తక్షణ సహాయం అందించాలని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.. అదేవిధంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల్లో జరిగిన నష్టంపై కేంద్రానికి నివేదిక పంపించారు.. తక్షణ సహాయక చర్యల కింద వరద ప్రభావిత జిల్లా ఒక్కంటికి రూ.5 కోట్లు విడుదల చేసినట్టు ప్రకటించారు.. వరదల కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు సమావేశంలో పేర్కొన్నారు.. చనిపోయిన పాడి పశువులు, మేకలు, గొర్రెలకు పరిహారం పెంచాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు.. సహాయ కార్యక్రమాల కోసం ప్రతి కలెక్టరేట్‌లో కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశాలు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వ్యవస్థను సన్నద్ధంగా ఉంచాలని అన్నారు..

అత్యవసర సేవల కోసం రాష్ట్రంలోని 8 పోలీస్ బెటాలియన్లకు ఎన్డీఆర్ఎఫ్ తరహాలో శిక్షణ..

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా కమిషనర్‌లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. దెబ్బతిన్న రోడ్లను తక్షణమే మరమ్మతులు చేసి, విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు..

ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు..

# పంట ఆగమాగం.. చెరువులను తలపిస్తున్న పొలాలు

- మొదటి పేజి తరువాయి



వాగులు పొంగిపొర్లడంతో వరద నీళ్లు పొలాల్లోకి చేరాయి. ప్రధానంగా పత్తి, మిరప, వరి, మక్క పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్క ఖమ్మం జిల్లాలోనే సుమారు 4లక్షల ఎకరాల్లో పంట నీట మునిగినట్టు సమాచారం అందుతోంది.

వర్షాలు తగ్గుముఖం పట్టగానే నష్టాన్ని అంచనా వేసేందుకు వ్యవసాయశాఖ సిద్ధమవుతున్నది. సూర్యాపేట, మహబూబాబాద్, ములుగు, వనపర్తి, ఖమ్మం, నాగర్కర్నూల్ జిల్లాల్లో పంటలు తీవ్రంగా ప్రభావితం అయ్యాయి. వానాకాలం సీజన్ ప్రారంభమై మూడు నెలలైంది. పత్తి కాత దశలో ఉండగా.. పెసర చేన్లు చాలా వరకు చివరి దశలో ఉన్నాయి. వరి పొలాలు ఇంకా ప్రాథమిక దశలో ఉన్నాయి. ముందస్తు నాట్లు వేసిన ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, మహబూబాబాద్, ములుగు, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం తదితర జిల్లాల్లో వరి పొలాలు చెరువులను తలపిస్తున్నాయి.

## మున్నేరు పరివాహక ప్రాంతాల్లో తీవ్ర నష్టం

మున్నేరు వాగు పరిసర ప్రాంతాల్లో వేసిన పంటలు, వరి నాట్లు నీట మునిగాయి. సూర్యాపేట జిల్లా మిర్యాలగూడ, అడవిదేవులపల్లి, నిడమనూరు, దామరచర్ల, డిండీ, వేములపల్లి, కేతేపల్లి, తిరుమలగిరి, సాగర్ త్రిపురారం, నకిరేకల్, పెద్దవూర, అడ్డగూడురు, తుంగతుర్తి మండలాల్లో పంటలు తీవ్ర ప్రభావితం అయ్యాయి. ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం, మొలుగుమాడు, నర్సింహాపురం, మధిర మండలాలు, వంగవీడు, కిష్టాపురం తదితర గ్రామాల్లో పత్తి, మిర్చి, వరి, మక్క పంటలు నీటమునిగాయి. చాలా చోట్ల పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. సూర్యాపేట జిల్లా కోదాడ, నల్గొండ, మహబూబాబాద్ జిల్లాల్లో చెరువులు పొంగిపొర్లుతున్నాయి.

%ూశ్రీంశీ =ఖుం% : ఇల్లు కూలిపోయన వారికి ఇందిరమ్మ ఇళ్ళు

## నీట మునిగిన పంటలు

ఈ ఏడాది 1.35 కోట్ల ఎకరాల్లో పంటలు సాగు చేయాలని వ్యవసాయశాఖ లక్ష్యంగా పెట్టుకున్నది. కాగా, ఇప్పటికే 1.09 కోట్ల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. ఇప్పటి దాకా 42.66 లక్షల ఎకరాల్లో పత్తి, 4.60 లక్షల ఎకరాల్లో కంది, 66వేల ఎకరాల్లో పెసర, 4.88 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 47.81 లక్షల ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. ఈ పంటలన్నీ ప్రాథమిక దశలోనే ఉన్నాయి. భారీ వర్షాలు, వరదలకు పంటలు నీట మునిగాయి.

## తీవ్రంగా ప్రభావితమైన ఖమ్మం జిల్లా

ప్రధానంగా ఖమ్మం జిల్లాలో 4.08 లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. మహబూబాబాద్ జిల్లాల్లో సాగైన 2.84 లక్షల ఎకరాల్లోని పంటల్లో పావు వంతు పంటలు తీవ్రంగా ప్రభావితమైనట్లు అధికారులు అంచనా వేస్తున్నరు. సూర్యాపేట జిల్లాల్లో సాగైన 3.32 లక్షల ఎకరాల పంటల్లో చాలా వరకు నీటి మునిగాయి. మున్నేరు, పాలేరు తదితర వాగులు, చెరువులు ఉప్పొంగడంతో పరివాహక ప్రాంతాల్లోని పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

## దెబ్బతిన్న పత్తి పంట

వానాకాలంలో పత్తి సాగు లక్ష్యం 60లక్షల ఎకరాలు కాగా, ఈయేడు 42.66 లక్షల ఎకరాల్లో సాగైంది. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నది. దాదాపు 4 లక్షల ఎకరాల్లో పత్తి పంటకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు క్షేత్ర స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా ఖమ్మం, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో పత్తి పంటపై తీవ్ర ప్రభావం చూపింది. పొలాల్లో నీరు చేరడంతో కాత దశలో ఉన్న పత్తి చేన్లు నీటిలో మునిగాయి.

# ప్రజావాణి ఫిర్యాదులపై..! టౌన్‌ప్లానింగ్ అత్యుత్సాహం..

## జీహెచ్ఎంసి సర్కిల్-26 పట్టణ ప్రణాళిక బాధ్యతా రహితంగా సమాధానం..

- గాజులరామారం- కుత్బుల్లాపూర్ జంట సర్కిల్‌లో టౌన్‌ప్లానింగ్ నిర్లక్ష్య వైఖరి..
- ప్రజావాణి ఫిర్యాదు దారులను.. పక్కదారి పట్టించే విధంగా సమాధానం..
- ఒక సర్కిల్‌లో వివరణకై ఫిర్యాదు చేయగా..! మరో సర్కిల్‌లో సమాధానం ఇచ్చారని ఆరోపణలు..
- సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం జీహెచ్ఎంసి సర్కిల్-26లో అబాసు పాలవుతుంది..
- గాజులరామారం టౌన్‌ప్లానింగ్ తీరుపై సర్వత్రా విమర్శల వెల్లువ..
- అక్రమ కట్టడాలపై.. టాస్క్ ఫోర్స్ చర్యల పేరిట.. ముడుపులకే ప్రాధాన్యత..


**గాజులరామారం పట్టణ ప్రణాళిక అధికారుల తీరు ఫిర్యాదు దారులను కోపోద్రిక్తులను చేస్తుంది.. ప్రశ్నించిన వారికి సమాధానం చెప్పలేని గాజులరామారం "డిప్యూటీ కమిషనర్", అక్రమ నిర్మాణాల పట్ల చర్యలు తీసుకోకుండా..! పట్టణ ప్రణాళిక అధికారులను విచ్చలవిడిగా ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.. టౌన్‌ప్లానింగ్‌లో సుధీర్ఘంగా విధులు నిర్వర్తిస్తున్న టిపిఎస్‌లను ప్రోత్సహిస్తూ..! అక్రమ కట్టడాలతో భారీగా ముడుపులు దండుకుంటున్నారని, స్పష్టమవుతుంది.. ప్రజావాణి ఫిర్యాదుపై తప్పుడు సమాచారం అందుకు నిదర్శనంగా చెప్పవచ్చు..**

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 2:




### సర్కిల్-26 బహిరంగ దోపిడీకి..? ఇదే నిదర్శనం..!

గాజులరామారం సర్కిల్ పరిధిలోని గాజులరామారం డివిజన్ మిథిలా నగర్‌లోని రోడ్ నెంబర్ 4లో సంబంధిత అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు పొందకుండా ఓ నిర్మాణదారుడు అక్రమ షెడ్డుతో పాటు వ్యాపార అవసరాల కోసం అక్రమ షట్టర్లను నిర్మిస్తున్నాడు. ఈ విషయంపై గత నెల 12వ తేదీన సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఓ వ్యక్తి ఫిర్యాదును అందజేశాడు. ఈ మేరకు సదరు అక్రమ నిర్మాణంపై ఎటువంటి చర్యలు తీసుకోని, పట్టణ ప్రణాళిక అధికారులు ఫిర్యాదుదారుడికి అదే నెల 17వ తేదీన పక్కనే ఉన్న కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి సుభాష్ నగర్ లోని నాలా ఆక్రమించుకొని నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని ప్రస్తావిస్తూ వివరణ ప్రతి (ఎల్ఆర్. నెంబర్. 169/టిపిఎస్/సి-26/కేజడ్/జిహెచ్ఎంసి/2024)ని అందించి సమాధానం ఇవ్వడం విశేషం. సదరు వివరణ ప్రతిని చూసి ఫిర్యాదుదారుడు అవాక్కయ్యాడు..



GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
TOWN PLANNING SECTION - CIRCLE NO. 26 – GAJULARAMARAM

To
Sri A Satish,
H.No.5-28-390/A,
Pushpagiri Basthi,
Alluri Seetha Rama Raju Street,
Sai Baba Nagar, Suraram Colony,
Quthbullapur, 500055.

Lr No. 169/TPS/C-26/KZ/GHMC/2024, dated 17-08-2024. / 444

Sub: GHMC – Town Planning Section – Circle No. 26 – Gajularamaram – Request for taking against the illegal construction of shed for commercial shutters opposite to Plot No.238, Road No.4, Mithila Nagar, Gajularamaram – Furnishing of information – Regarding.

Ref: Your representation dated 12-08-2024 filed under Prajavani.

<><><>

With reference to the subject cited it is to inform you that you have filed a representation under Prajavani, wherein requested to take action over the illegal encroachment of Nala by erecting asbestos sheets at Subhash Nagar Last Bus Stop, Jeedimetla, Quthbullapur.

In this connection inspected the location and observed that the unuathorised erection of shed for commercial shutters, for which this office has already issued show cause notice and speaking order to the owner / occupier and after completion of notice period, the matter will be referred to the Special Task Force Team for taking up of demolition.

This is for your kind information.

Yours faithfully,

Deputy Commissioner
Circle-26, KZ-GHMC
17/08/24

**గాజులరామారం సర్కిల్-26 తప్పుడు సమాధానం..**

### గాజులరామారం టౌన్‌ప్లానింగ్ కలెక్షన్‌లకు మచ్చుకు కొన్ని నిదర్శనాలు..




జీహెచ్ఎంసి సర్కిల్-26 గాజులరామారం పట్టణ ప్రణాళిక అధికారులకు అవగాహనా లోపమో లేక..! తమను ప్రశ్నించే వారు ఎవరున్నారనే ధీమానా తెలియదు కానీ..! టౌన్‌ప్లానింగ్ అధికారులు బరితెగించి వ్యవహరిస్తున్నారు.. నోటీసులు జారీచేసి చర్యలు తీసుకోకుండా రూ.లక్షలు వసూళ్ళు చేస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఫిర్యాదుదారులను సైతం తప్పుదోవ పట్టించేలా, గాజులరామారం సర్కిల్ పట్టణ ప్రణాళిక అధికారుల పనితీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు.. ఏ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్నారో..? ఏ సర్కిల్ పరిధిలో సమస్యలపై సమాధానం ఇస్తున్నారో..? కనీస అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారు.. గాజులరామారం సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వారికి తప్పుడు సమాచారం ఇవ్వడం గమనార్హం.. అక్రమ కట్టడాల ఫిర్యాదులపై..! స్పందించకుండా వివరణ ఇవ్వలేని స్థితిలో సంబంధిత సర్కిల్ అధికారులు ఉండటం ప్రజల దౌర్భాగ్యం.. తాము పని చేస్తున్న, తమకు సంబంధించిన సర్కిల్లోని సమస్యపై ఫిర్యాదు అందితే, తమకు ఎటువంటి సంబంధం లేనట్లు, పక్క సర్కిల్‌లు సమస్యపై స్పందిస్తూ వివరణ ప్రతిని ఫిర్యాదుదారుడికి అందించడంలోనే గాజులరామారం పట్టణ ప్రణాళిక అధికారుల చిత్తశుద్ధి అర్థమవుతుంది..

### తప్పుడు సమాధానంపై.. చర్యలకు ఫిర్యాదు..

తప్పుడు సమాచారాన్ని సవాలు చేస్తూ సోమవారం (సెప్టెంబర్ 2న) ప్రజావాణిలో గాజులరామారం సర్కిల్-26 ఉప కమిషనర్ పి. మల్లారెడ్డికి మరో ఫిర్యాదును అందజేశాడు. ప్రజావాణిలో అందించిన ఫిర్యాదులపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఫిర్యాదుదారులను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తూ, తప్పుడు సమాచారం అందించిన సర్కిల్-26 పట్టణ ప్రణాళిక డిసిపి, టీపీఎస్ లతోపాటు బాధ్యులైన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు తాము ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మాణంపై ఎటువంటి చర్యలు తీసుకున్నారు వారికి అందజేసిన నోటీసులు, స్పీకింగ్ ఆర్డర్ నకలు ప్రతులను అందించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు..

## ముగిసిన శ్రావణమాస పూజలు



**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ సెప్టెంబర్ 2:** శ్రావణమాసం చివరి రోజు పూజా కార్యక్రమంలో భాగంగా కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానములో సోమవారం స్వామివారికి అమావాస్య పూర్వక రుద్రాభిషేకం, తైలాభిషేకం, అన్నాభిషేకం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగలింగం, ఈవో సుధాకర్ రెడ్డి, ఫౌండర్ కుటుంబ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి....చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ సెప్టెంబర్ 2**

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం నాగారం పురపాలక సంఘ కార్యాలయం నందు తెలంగాణ సాంస్కృతిక కళాబృందం ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత పై పాటలు పాడుతూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కూడా చెత్తను ఆరుబయట పడేయకుండా చెత్త ఆటోలకు అందించాలని, పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి రాజేంద్రకుమార్, మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్ తెలంగాణ సాంస్కృతిక కళాబృంద సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం వరద ప్రాంతాల్లో సీఎం రేవంత్ పర్యటన

**హైదరాబాద్ పెన్ పవర్:**భారీ వర్షాలకు అతాలకుతలం అయిన ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటిస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రులు పొంగులేటి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం దగ్గర వరద ఉధృతితో ఖమ్మం – సూర్యాపేట జాతీయ రహదారిపై కొట్టుకపోయిన బ్రిడ్జిని పరిశీలించారు రేవంత్. పాలేరు రిజర్వాయర్ ను పరిశీలించారు రేవంత్. ఇవాళ రాత్రి సీఎం రేవంత్ ఖమ్మంలోనే బస చేయనున్నారు. భారీ వర్షాలకు సెప్టెంబర్ 2న ఉదయం పాలేరు బ్రిడ్జి తెగిపోయిన సంగతి తెలిసిందే. దీంతో ఏపీ తెలంగాణ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి.సిపిఎం





**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ సెప్టెంబర్ 2**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ అమలు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో కాప్రా మున్సిపల్ ఆఫీస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు, సిపిఎం పార్టీ కాప్రా సర్కిల్ కార్యదర్శి జి. శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కేవలం ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఇంకేమీ అమలు కావట్లేదు అని అన్నారు.6 గ్యారంటీలలో ఒకటి జీరో కరెంటు బిల్లు కొద్దిమందికి మాత్రమే వస్తుంది ఇంకా చాలామందికి రావటం లేదు. 500 లకే గ్యాస్ సిలెండరు ఇస్తామని గ్యారెంటీ ఇచ్చారు కానీ ఏ ఒక్కరికి 500 గ్యాస్ దగ్గర రావడం లేదు అని అన్నారు.అదేవిధంగా ఆసరా పింఛన్లు 2016/– నుండి 4016/– కు పెంచి ఇస్తామన్నారు. కానీ ఇంతవరకు ఏ ఒక్కరికి ఇవ్వలేదు. అదేవిధంగా దివ్యాంగులకు 4016 /–నుండి 6016 /–వరకు పెంచి ఇస్తామన్నారు ఇంతవరకు ఏ ఒక్కరికి ఇవ్వలేదు. అర్హత కలిగిన వారందరికీ కొత్త పింఛన్లు ఇస్తామని చెప్పారు, వారికి కూడా ఇంతవరకు ఇవ్వలేదు. గృహలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూపాయలు ప్రతినెల ఇస్తామన్నారు ఇంతవరకు ఇవ్వలేదు. వీటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం ఎన్నికలలో లబ్ధి పొందేందుకు మాత్రమే ఈ 6 గ్యారంటీలను ప్రకటించారని అందులో ఒకటి రెండు మాత్రమే అమలు చేస్తున్నట్టు ప్రయత్నం జరుగుతున్నది అని అన్నారు. గత ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎన్నికల ముందు లబ్ధిదారులకు కేటాయించడం ఆపివేశారు వాటిని వెంటనే పరిశీలన చేసి అర్హత కలిగిన వారందరికీ వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన దరఖాస్తులు చేసుకోండి ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అన్నారు కానీ అది ఆచరణలో సాధ్యం కావట్లేదు పదేపదే దరఖాస్తులు చేసుకోమని చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారు. ప్రజలు పనులు వదిలిపెట్టుకొని వార్డ్ ఆఫీసుల చుట్టూ జిహెచ్ఎంసి చుట్టూ తిరుగుతూ ఉన్నారు.వెంటనే వాగ్దానం చేసిన 6 గ్యారంటీలను అమలు చేయాలని లేనిచో ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి 6 గ్యారంటీలు అమలయ్యేంతవరకు పోరాటం నిర్వహిస్తామని తెలియజేశారు. అనంతరం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాప్ర సర్కిల్ కమిటీ సభ్యులు సిహెచ్ ప్రసాద్ , కేవీ చారీ, శివన్నారాయణ, కె ,వెంకట్, సఫియా, నాయకులు యమ్.ఎస్ రావు,జీవీ రావు,లక్ష్మి నారాయణ, సుభాషిణి, లావణ్య, వినోద, కళ, లక్ష్మి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కూలిపోయన వారికి ఇందిరమ్మ ఇళ్ళు .. వరదల్లో బురద రాజకీయాలు వద్దు

**హైదరాబాద్ పెన్ పవర్:**భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్ళు కట్టిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మృతులకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా, పశువులు చనిపోతే 50వేలు ఇస్తామన్నారు. సూర్యపేట జిల్లాలో వరదలు, వర్షాలపై అధికారులు, మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ చేశారు. జిల్లాలో 20 వేల ఎకరాల్లో వరి పత్తి పంటలకు నష్టం వాటిల్లిందని.. ప్రతీ రైతుకు ఎకరాకు రూ. 10వేల చొప్పున పంట నష్ట పరిహారం అందిస్తామని చెప్పారు రేవంత్. తక్షణ సాయం కోసం సూర్యాపేట కలెక్టర్ కు రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేశారు సీఎం రేవంత్. రాష్ట్రంలో జరిగిన నష్టాల నివారణ కోసం తక్షణ సాయం కింద కేంద్రం 2వేల కోట్లు మంజూరు చేయాలన్నారు. ఈ బాధ్యతను కేంద్రమంత్రులు బండిసంజయ్, కిషన్ రెడ్డి తీసుకోవాలన్నారు రేవంత్. రాజకీయాలకు ఇది సమయం కాదని అందరం కలిసి ప్రజలను ఆదుకుందామని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. వరదలపై



అమెరికాలో ఒకరు..ట్విట్టర్ లో ఇంకొకరు.. ఫామ్ హౌస్ లో ఉండి మరొకరు బురద రాజకీయాలు చేయొద్దని సూచించారు.

సూర్యాపేట జిల్లాలో అత్యధికంగా 30 సెం మీ వర్షం కురిసిందన్నారు రేవంత్ రెడ్డి. జిల్లాలో ఇద్దరు మృతి చెందగా 21 చెరువులు కట్టలు తెగిపోయాయన్నారు. సాగర్ ఎడమ కాలువకు గండి ప్రభావం వల్ల 15 గ్రామాల్లో 450 మంది తరలించామన్నారు. 7 పక్కా ఇళ్లు, 33 దెబ్బతిన్న ఇళ్ళు కూలాయన్నారు. విపత్కర సమయంలో అధికారులు చక్కగా పనిచేశారని కొనియాడారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాల పరిస్థితులపై సహాయం కోసం ప్రధాని మోడీ, అమిత్ షా, రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్ళామన్నారు రేవంత్. ఎన్డీఆర్ఎఫ్ మాదిరిగా రాష్ట్రంలో ఎస్డీ ఆర్ఎఫ్ ఏర్పాటు చేస్తాం.. ఒక్కో బృందంలో 100 మంది ఉండేలా 8 బృందాలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు రేవంత్.

## కారులో మృతదేహం

మరోవైపు, సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో భారీ వర్షాలతో వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. వైష్ణవి పాఠశాల సమీపంలోని వాగులో రెండు కార్లు, ఆటోలు వరద ఉద్ధృతికి కొట్టుకుపోగా.. కారులో ఓ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. దీనిపై అధికారులకు సమాచారం ఇచ్చారు. వరద ధాటికి డివైడర్ల పైనుంచి నీరు ప్రవహిస్తుండగా.. వాటిని పగలగొట్టి అధికార యంత్రాంగం సహాయక చర్యలు చేపట్టింది. అటు, అనంతగిరి, మేళ్లచెరువు రహదారులపై పూర్తిగా రాకపోకలు నిలిపేశారు. కోదాడ పెద్ద చెరువు మత్తడి దూకడంతో నయనగర్ జలదిగ్బంధంలో చిక్కుకుంది. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. శనివారం రాత్రి 8:30 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకూ భారీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ ఈ వివరాలను వెల్లడించింది. అత్యధికంగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో 299.8 మి.మీ, మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో 298 మి.మీ, సూర్యాపేట జిల్లా చిలుకూరులో 297.8 మి.మీల వర్షపాతం నమోదైనట్లు తెలిపింది. అటు, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. చిన్నగూడురు 42.85, నెల్లికుదురు 41.65, పెద్దనాగారం 40.28, కొమ్ములవంచ 38.93, దంతాలపల్లి 33.25, మాల్యాల 33, మరిపెడ 32.4, లక్కవరం 31.98, కేసముద్రం 29.8, ఆమన్ గల్ 28, మహబూబాబాద్ 27.25 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు చెప్పారు. రెడ్లవాడలో 43.55, కల్లెడ 27.88 సెం.మీల వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు. అటు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ భారీ వర్షాలతో జన జీవనం స్తంభించింది. నగరంలోని పలు కాలనీలు నీట మునిగాయి. ఓ ప్రైవేట్ పాఠశాల ప్రాంగణంలో వరద నీరు చేరి స్కూల్ బస్సులు నీట మునిగాయి. పాలేరు జలాశయంలోకి 40 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. వనపర్తి జిల్లాలోని సరళ సాగర్‌కు వరద పోటెత్తగా పలు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. అటు, ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ ప్రమాదకరపు అంచుల్లో అలుగు పోస్తుంది. దీంతో పాలేరు గ్రామంలో ఇళ్లు నీట మునగడంతో ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వేల ఎకరాల్లో పంట నీట మునిగింది.

## వాషింగ్ మెషన్ బాగు చేయించలేదని..
# ఉరేసుకొని భార్య ఆత్మహత్య




సంగారెడ్డి జిల్లా: తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని బిహెచ్ఈఎల్ సైబర్ కాలనీలో విషాదం చోటుచేసుకుంది. అదే కాలనీలో నివాసముంటున్న ప్రభుత్వ ఉద్యోగి రాజ్ కుమార్ దంపతులు శనివారం గొడవ పడ్డారు. వాషింగ్ మిషన్ బాగు చేయించలేదని భర్త రాజ్ కుమార్ (35), భార్య సంగీత ప్రియా (30) ల మధ్య మాటామాట పెరిగి వాగ్వాదం జరిగింది.

ఆ సందర్భంలో జరిగిన గొడవను మనుసులో పెట్టుకొని భార్య సంగీత ప్రియ సెప్టెంబర్2(సోమవారం) ఉరి వేసుకుని ఆత్మహత్యకు చేసుకుంది. వీరు తమిళనాడు చెందిన శేలం నుంచి వచ్చి బిహెచ్ఇఎల్ లో నివాసం ఉంటున్నారు. 2019లో రాజ్ కుమార్ కు సంగీత ప్రియతో వివాహం జరగగా.. వీరికి రెండేళ్ల పాప ఉంది. కొల్లూరు పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు..




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 2:**తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రాణ నష్టం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ఆదేశించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలంగాణలో భారీ వర్షాలు, ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పరిస్థితిపై అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఖమ్మం జిల్లాలో 110 గ్రామాలు ముంపుకు గురవడంతోపాటు పట్టణంలోని ప్రకాశ్ నగర్ గుట్టపై 9 మంది, పాలేరు నియోజకవర్గంలోని అజ్మీరాతండ గుట్టపైన 68 మంది, బిల్డింగులపైన 42 మంది చిక్కుకున్న విషయాన్ని అమిత్ షాకు వివరించారు. వెంటనే స్పందించిన అమిత్ షా తెలంగాణకు అవసరమైన ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా చెన్నై, వైజాగ్, అసోం నుండి 3 చొప్పున మొత్తం 9 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను తెలంగాణకు పంపాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రాణ నష్టం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఎన్డీఆర్ఎఫ్ ను ఆదేశించారు. బండి సంజయ్ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ఫోన్ లో మాట్లాడుతూ అదనంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిన విషయాన్ని తెలిపారు. అదే సమయంలో ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులతో మాట్లాడిన బండి సంజయ్ రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. అట్లాగే తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వర్షాల పరిస్థితి, ప్రజలు పడుతున్న ఇబ్బందులతోపాటు కొనసాగుతున్న సహాయక చర్యలపైనా బండి సంజయ్ ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరిన బండి సంజయ్ బీజేపీ కార్యకర్తలు, నాయకులంతా జాగ్రత్తగా ఉంటూనే అధికారులను సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. మరోవైపు భారీవర్షాలతో వరంగల్-మహబూబాబాద్ రహదారిపై వరద పోటెత్తింది. దీంతో తోపనపల్లి దగ్గర వరదలో చిక్కుకుపోయింది ఆర్టీసీ బస్సు. ప్రయాణికుల ఆర్తనాదాలతో స్పందించిన పోలీసులు..వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. వారిని తోపనపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు-సత్యనారాయణపురం మధ్య కల్వర్టును దాటే ప్రయత్నంలో పాషా అనే వ్యక్తి వరదలో కొట్టుకుపోయాడు. వరద ప్రవాహంలో చెట్టును పట్టుకొని ఉన్న బాధితుడిని అతికష్టంపై రక్షించారు స్థానికులు. ఖమ్మం పట్టణాన్ని భారీ వరద ముంచెత్తింది. సాయి కృష్ణనగర్‌లోని అపార్ట్‌మెంట్లలో రెండో అంతస్తువరకూ వరద నీరు చేరింది. దీంతో స్థానికులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ గడిపారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని కడవెండి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గొర్రెలను మేపేందుకు తీసుకువెళ్లిన కాపరులు అందులో చిక్కుకున్నారు. దీంతో గ్రామస్తులు స్పందించి బాధితులను కాపాడారు. అయితే 150 పైగా గొర్రెలు, మేకలు వాగులో కొట్టుకుపోయాయి. తమ జీవనాధారం పోవడంతో బోరున విలపించారు బాధితులు. మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో చెరువులన్నీ అలుగుపోస్తున్నాయి. శనిగపురంలో ఊర చెరువు అలుగు పారడంతో గ్రామస్తులు చేపలవేటలో మునిగి తేలుతున్నారు. పెద్దపల్లి జిల్లా నక్కల వాగులో ఓ వ్యక్తి గల్లంతయ్యాడు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల-కొత్తపల్లి మధ్య ప్రవహిస్తున్న వాగులో కాల్వ శ్రీరాంపూర్ బిల్ కలెక్టర్ పవన్ గల్లంతయ్యాడు. మరో వ్యక్తిని స్థానికులు కాపాడారు. నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలోని పగిడిమారీ వద్ద వాగులో కొట్టుకుపోతున్న వ్యక్తిని కాపాడారు స్థానికులు. నారాయణపేట పట్టణానికి వెళ్లి తిరిగి సొంత గ్రామానికి వస్తుండగా పగిడిమారీ వాగులో చిక్కుకున్నాడు శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి. వాగు మధ్యలో ఉన్న ఒక చెట్టు కొమ్మను పట్టుకొని వేలాడుతున్న బాధితుడిని గుర్తించిన గ్రామస్తులు..జేసీబీ సహాయంతో తాడు వేసి సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. నిర్మల్ జిల్లా తానూరు మండలం ఝరి(బి) గ్రామంలో వరదల్లో కొట్టుకుపోతున్న ఆటోను కాపాడారు..గ్రామస్తులు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును దాటేందుకు ప్రయత్నించడంతో ఈ ఘటన జరిగింది. స్థానికులు వెంటనే స్పందించడం నలుగురు బాధితులు సురక్షితంగా బయటపడ్డారు.

# ఆగమాగం.. రాత్రంతా బస్సులోనే




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ వరంగల్, సెప్టెంబర్ 2:** తెలంగాణలో భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో వానలు దంచికొడుతున్నాయి. రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వెంకటాపురం శివారులోని వరద నీటిలో ఆర్టీసీ బస్సు శనివారం రాత్రి చిక్కుకుంది. వేములవాడ నుంచి మహబూబాబాద్‌కు వెళ్తుండగా.. వెంకటాపురం వద్ద తోపనపల్లి చెరువు ఒక్కసారిగా పొంగి బస్సు నీటిలోనే చిక్కుకుపోయింది. ఆ సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉండగా.. ఎటూ వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో రాత్రంతా బస్సులోనే ఉండిపోయారు. తమను కాపాడాలని బంధువులు, అధికారులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న కలెక్టర్ గ్రామానికి చేరుకుని ట్రాక్టర్ సాయంతో బస్సులోని ప్రయాణికులను రక్షించారు. అనంతరం వారిని స్థానికంగా ఉన్న ఓ పాఠశాలకు తరలించారు. వర్షం తగ్గిన తర్వాత ప్రయాణికులను వారి స్వగ్రామాలకు తరలిస్తామని చెప్పారు.

# అధికారుల్లో హైడ్రా గుబులు...

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 2:** హైడ్రా చాలా కట్టడాలను నేలమట్టం చేసింది. ఇందులో కొన్ని ఇళ్లున్నాయి.. మరికొన్ని ఆఫీస్‌లున్నాయి. కన్వెన్షన్లు ఉన్నాయి.. కొన్ని కాలేజీ గేట్లున్నాయి. కానీ.. అది ఎవరిదైనా.. ఎవరికైనా.. ఏది కూల్చినా నష్టమే. అందులో ఎలాంటి డౌట్ లేదు. మరి వాళ్లలా కట్టడాలు నిర్మించడానికి కారణం ఎవరు? పర్మిషన్లు ఇచ్చింది ఎవరు? రోడ్లు వేసింది ఎవరు? కరెంట్ కనెక్షన్ ఇచ్చింది ఎవరు? ఇప్పుడు అవే కట్టడాలకు నోటీసులు ఇచ్చింది ఎవరు? కూల్చింది ఎవరు?ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలియాలి. ఎందుకంటే ఇప్పుడు నోటీసులు అందుకున్న వారిలో మెజారిటీ ప్రజలు ఒకే ప్రశ్న వేస్తున్నారు. మేము ఇక్కడ ఇళ్లు, కార్యాలయాలు నిర్మించుకొని ఏళ్లు గడుస్తోంది. అన్ని డిపార్ట్‌మెంట్స్ నుంచి సరైన పద్ధతిలో పర్మిషన్స్ తీసుకున్నాం. అలా తీసుకున్నందుకే కదా కరెంట్ నుంచి నల్లా కనెక్షన్ వరకు అన్నీ ఇచ్చారు. మా కాలనీల్లో రోడ్లు కూడా వేశారు. మరి ఇన్నేళ్ల తర్వాత వచ్చి.. ఇప్పుడు నోటీసులు ఇచ్చి కూల్చేస్తామంటే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు. నిజానికి చాలా బిల్డింగ్స్ బ్యాంకుల్లో లోన్లు తీసుకొని నిర్మించారు. ఇప్పటికి కూడా వాటికి ఈఎంఐలు చెల్లిస్తున్నారు. మరి ఇప్పుడా బిల్డింగ్స్ కూలిస్తే వారు ఉండేది ఎక్కడ? వారి అప్పుల సంగతేంటి? అనేది ఓ అంతు చిక్కని ప్రశ్న. మరి ప్రభుత్వం దీనిపై ఫోకస్ చేస్తుందా? లేదా?నిజానికి దీనికి అసలు కారణం ఈ కట్టడాల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన వారిదే. ఎందుకంటే నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకపోతే అసలు కట్టడాలు కట్టేవారే కాదు. అప్పుడు కూల్చాలన్న ఆలోచనే ఉండదు కదా. మరి పర్మిషన్‌లు ఇచ్చిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తారా? అనే ప్రశ్నలు వచ్చాయి. అయితే ప్రభుత్వం కూడా వారిపై కేసులు




నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. కానీ అదొక్కటే సరిపోదు.. ఎందుకంటే ఈ కూల్చివేతల వల్ల నష్టపోయిన వారికి తగిన నష్టపరిహారం కూడా వారే చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడే మరో అధికారి ఇలాంటి అనుమతులు ఇచ్చేందుకు వణికిపోతాడు.ఒక్క అధికారులు మాత్రమే కాదు.. యజమానులకు ఈ ప్లేస్‌లు కట్టబెట్టిన వెంచర్ ఓనర్లను కూడా బాధ్యులను చేయాలి. తప్పుడు పత్రాలు సృష్టించి.. అధికారులను మ్యానేజ్ చేసి అనుమతులు సాధించి వెంచర్లు వేశారు. ఆ తర్వాత లబ్ధిదారులకు అమ్మి సొమ్ము చేసుకొని నోట్ల కట్టలు జేబులో కుక్కుకొని చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు తమకేం సంబంధం లేదన్నట్టుగా ఉంది వారి వ్యవహారం. కాబట్టి.. వారిని కూడా బాధ్యులను చేసి చర్యలు తీసుకోవాల్సిందే.వారి నుంచి కూడా డబ్బులను రికవరీ చేయాల్సిందే.ఇక్కడ మరో ప్రశ్న కూడా ఉంది. ఇలా కూల్చివేతల కారణంగా రోడ్డు మీద పడే వారి పరిస్థితి ఏంటి? అక్రమంగా నిర్మాణాలు చేసిన వారిని నిర్మోహమాటంగా పక్కన పెట్టండి. కానీ.. అన్ని అనుమతులు తీసుకొని ఇప్పుడు ఇరుక్కుపోయిన వారి పరిస్థితి ఏంటి? వారికి ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందా? అనే ప్రశ్నలు వస్తున్నాయి.నిజానికి అక్రమంగా అనుమతిలిచ్చిన అధికారుల లిస్ట్ ఇప్పటికే ప్రిపేర్ అవుతోంది. జీహెచ్ఎంసీ,హెచ్ఎండీయే, రిగేషన్, రెవెన్యూ, కొన్ని మున్సిపాలిటీల అధికారులది చాలా కీలకపాత్ర. ఎఫ్టీఎల్ , బఫర్ జోన్లలో నిర్మాణాలకు గతంలో ఎన్వోసీలు ఇచ్చారు. కొన్నింటికి నకిలీ ఎన్వోసీలు అని తెలిసి కూడా అనుమతులిచ్చారు. వీరిలో ప్రస్తుతం ఇంకా బాధ్యతలు నిర్వహిస్తున్నవారు ఉన్నారు.. రిటైర్ అయినవారు కూడా ఉన్నారు. ఇప్పుడు వీరందరి లిస్ట్ తయారు చేసి చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతోంది ప్రభుత్వం. దీంతో అధికారుల్లో టెన్షన్ మొదలైంది.నిజానికి ఇప్పటికే కొంతమంది అధికారులపై కేసులు కూడా నమోదయ్యాయి. బాచుపల్లి తహశీల్దార్ గా పనిచేసిన పూల్ సింగ్ చౌహాన్. నిజాంపేట నగరపాలక సంస్థ కమిషనర్ గా పనిచేసిన రామకృష్ణారావు. జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన సుధాంశు. ఇలా మొత్తం ఆరుగురిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరు చేసిన ఘనకార్యాలు ఏంటంటే.. శిఖం భూమిని పట్టాభూమిగా చూపుతూ తప్పుడు నివేదికలు ఇవ్వడం. లే అవుట్ లకు అక్రమంగా అనుమతులు మంజూరు చేయడం. చెరువు స్థలాన్ని ప్రైవేట్ భూమిగా పేర్కొంటు రిపోర్ట్ ఇవ్వడం. ఇక చెరువు భూముల్లో నిర్మాణాలు జరుగుతున్నా చూసి కూడా పట్టించుకోకపోవడం.. ఇలా అనేక ఫిర్యాదులు ఉన్నాయి. నిజానికి ఇది మంచి చర్యే. అదే సమయంలో రోడ్డు మీద పడుతున్న వారి సంగతి కూడా ఆలోచిస్తే మరింత బాగుంటుంది.

# కుండపోతలతో అతలాకుతలం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 2:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా హైదరాబాద్‌తోపాటు తెలంగాణ వ్యాప్తంగా జోరు వానలు కురుస్తున్నాయి. అయితే హైదరాబాద్‌లో రాత్రి నుంచి పడుతున్న వర్షానికి చాలా ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. వనస్థలిపురం, ఎల్బీనగర్, కొత్తపేట, హయత్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట, కోఠీ, నాంపల్లి, పంజాగుట్ట, లక్డీకపూల్, ఖైరతాబాద్, పంజాగుట్ట, బంజారాహిల్, అమీర్పేట ఇలా అన్ని ప్రాంతాల్లో వర్షం దంచి కొడుతోంది. కొన్ని ప్రాంతాల్లో ముందుజాగ్రత్తగా విద్యుత్ సరఫలా నిలిచిపోయింది. హైదరాబాద్‌లో 48 గంటల్లో భారీ వర్షాలు ఖాయమంటున్నారు వాతావరణ శాఖ నిపుణులు. దీని కారణంగా మరోసారి మూసి వరదలు చూస్తామని హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్ ప్రజలంతా చాలా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం బంగాలాఖాతంలో ఏర్పడిన ద్రోణి మరింత బలపడి తీరంవైపునకు దూసుకొస్తుందని చెబుతున్నారు. దీని కారణంగా 48 గంటల పాటు హైదరాబాద్‌ను కుండపోత వానలు



కుమ్మేస్తాయని అలర్ట్ చేస్తున్నారు. ఈ వర్షాలు కారణంగా కృష్ణ, మూసి, మంజీర నదులకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుందని పరివాక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అంటున్నారు. వర్షం కారణంగా బంజారాహిల్స్‌లో కారు బీభత్సం సృష్టించింది. అతి వేగంగా వచ్చిన కారు పార్కింగ్ చేసి ఉన్న కారును, ఆటోను ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో కారు పాల్టీలు కొట్టింది. ఇందులో ఉన్న డ్రైవర్‌కు గాయాలు అయ్యాయి. హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడబోతున్నాయని వాతావరణ శాఖ చెప్పడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్కడా నీరు నిలిచిపోకుండా, నాళాల వద్ద హెచ్చరిక బోర్డులు పెట్టాలని అంటున్నారు. ప్రజలు కూడా అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఇవాళ వాయుగుండంగా మారనుంది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కుమ్మేస్తున్నాయియ. తెలంగాణలో కూడా చాలా జిల్లాల్లో జోరు వానలు పడుతున్నాయి. ఆదిలాబాద్, కుమ్రుం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కరుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

## అడ్డగోలుగా మైనర్ల డ్రైవింగ్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ కరీంనగర్ సెప్టెంబర్ 2:** దేశంలో మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో మైనర్ డ్రైవింగ్ ల ప్రమాదాలే అధికంగా ఉన్నాయని కొన్ని సర్వేల్లో వెల్లడైంది. మైనర్ డ్రైవింగ్ వల్ల ప్రమాదం జరిగి ప్రాణాలు పోతున్నాయి. తీవ్ర గాయాలతో జీవితకాలం మంచాన పడ్డ వారు కూడా ఉంటున్నారు. మైనర్ డ్రైవింగ్ లో ఏదైనా ప్రమాదం జరిగి మృతి చెందితే వారికి ఇన్సూరెన్స్ కూడా ఉండదు. ఎందుకంటే మైనర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండదు. మరి ఎన్ని సంఘటనలు జరుగుతున్నా.. నేటికీ మైనర్ల డ్రైవింగ్ సమస్యలు మాత్రం తీయడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రమాదాలను దృష్టి సారించిన ప్రభుత్వం మైనర్ల డ్రైవింగ్ పై స్పెషల్ ఫోకస్ పెట్టింది. మైనర్ డ్రైవింగ్ తో ఏదైనా ప్రమాదం జరిగితే వేల రూపాయల ఫైన్లు వేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఓ జీవాను జారీ చేసింది. రాష్ట్రంలో మైనర్ వాహనాల డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవరు కూడా ట్రాఫిక్ పోలీసులు నిర్వహిస్తున్నారు. కానీ ఎన్ని ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎన్ని చట్టాలు వచ్చినా మైనర్లకు మాత్రం ఒంట్లో భయం లేకుండా పోయింది మరి ఇలా ప్రవర్తిస్తున్న వారి నిర్లక్ష్యానికి తల్లిదండ్రులే కారణమా...? లేక పోలీసులే కారణమా...? అని చర్చ మొదలైంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిత్యం ట్రాఫిక్ పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ ఈ మైనర్ల వికృత చేష్టలు మాత్రం మారడం లేదు. ఇళ్లలో నుంచి వాహనాలు తీసుకువచ్చి రోడ్లపై స్టన్స్ వేస్తున్నారు. తాను ప్రమాదానికి ఒక్కడే గురికాకుండా తనతో పాటు మరొక ఇద్దరిని కూడా తీసుకువచ్చి ప్రమాదానికి గురి అయ్యేలా కారణం అవుతున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మైనర్లు పట్టపగలే త్రిబుల్ రైడింగ్ చేస్తూ ఓవర్ స్పీడ్ తో ఇతర వాహనదారులను ఇబ్బంది పెడుతున్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఒక స్కూటీ వాహనంపై ముగ్గురు మైనర్లు వెళ్తూ ఏబీపీ దేశం కెమెరాకి చిక్కారు. ఆ ముగ్గుర్ని మీరు ఏం చదువుతున్నారు మైనర్లు కదా వాహనాలు నడపడం ఏంటని అడగగా నిర్లక్ష్యమైన సమాధానం ఇవ్వడంతో షాక్ తిన్నారు. తాను 9వ తరగతి చదువుతున్నాను ఈ ఫోటోను తీసి పోలీసులకు పంపించాలనీ ఓ బాలుడు చెప్పాడు. మరి ఇంత విచ్చలవిడిగా మైనర్లు రోడ్లపై వాహనాలతో తిరుగుతున్నారంటే దానికి కారణం ముమ్మాటికి తల్లిదండ్రులని, వారు ఇవ్వకుండా బాలుర చేతికి వాహనం ఎలా వస్తుందని అంతా అంటున్నారు. ఇలాంటి మైనర్ పిల్లలు వాహనాలు నడపటం ద్వారా ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇప్పటికైనా పోలీసులు ఇలాంటి చిన్నారుల తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వీరి రాంగ్ డ్రైవింగ్ వల్ల ఎవరైనా ప్రాణాలు కోల్పోయినా, లేక తీవ్ర గాయాలతో శాశ్వతంగా మంచానికే పరిమితం అయితే బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్న తలెత్తుతోంది.

## తూప్రాన్ రెసిడెన్షియల్ స్కూల్లో దారుణం..నోట్లో గుడ్డలు కుక్కారు.. చితక్కొట్టారు




మెదక్ జిల్లా తూప్రాన్ బాలుర రెసిడెన్షియల్స్ స్కూల్లో దారుణం జరిగింది. పదో తరగతి చదువుతున్న కొంతమంది విద్యార్థులు ... తొమ్మిదో తరగతి విద్యార్థుల పట్ల అమానుషంగా వ్యవహరించారు. అర్ధరాత్రి ( సెప్టెంబర్ 1) 12 గంటల సమయంలో తొమ్మిదో తరగతి చదివే ముగ్గురు విద్యార్థులను విచక్షణ రహితంగా చితకబాదారు. పదో తరగతి చదివే ... పది మంది విద్యార్థులు కలిసి నోట్లో గుడ్డలు కుక్కి బూట్లు, రాడ్లతో కొట్టారు. సమాచారం అందుకున్న బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు ఈ రోజు ( సెప్టెంబర్ 2) ఉదయం ప్రిన్సిపల్‌తో గొడవకు దిగారు. ఘటనకు బాధ్యులైన 10 మంది విద్యార్థులకు టీసీలు ఇచ్చి పంపిస్తామని.. ఈ గొడవ బయటకు పొక్కకుండా ఉండేందుకు ప్రిన్సిపల్ బాధిత విద్యార్థుల తల్లిదండ్రులను కోరుతున్నారని సమాచారం. అయితే రెండు నెలల క్రితమే కళాశాల విద్యార్థులు పదో తరగతి విద్యార్థులపై దాడి చేశారు. తూఫ్రాన్ రెసిడెన్షియల్ స్కూల్లో రెండు నెలల వ్యవధిలోనే రెండు సార్లు విద్యార్థులు ఘర్షణ పడటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల పర్యవేక్షణ లోపం వల్లే కళాశాలలో తరచు గొడవలు జరుగుతున్నాయని తల్లిదండ్రులు వాపోతున్నారు.

# మూడు దశల్లో బ్యాలెట్ విధానంలో ఎన్నికలు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 2:** తెలంగాణలో సర్పంచ్ ఎన్నికల కోసం ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో పలువురు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు రెడీ అయిపోయన నేతలు ప్రజలను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మంచి చెడులకు హాజరై.. ప్రతి సందర్భాన్ని వాడుకుంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తయింది. ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలపై నిర్వహణపై తెలంగాణ ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) పార్థసారథి కీలక ప్రకటన జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాత పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని చెప్పారు.శనివారం పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఈసీ సమావేశమయ్యారు. నోటిఫికేషన్ వచ్చే వరకూ ఓటర్ల నమోదు కొనసాగుతుందని చెప్పారు. ఈనెల 6న ముసాయిదా జాబితా రిలీజ్ చేస్తామని తెలిపారు. మె?త్తం మూడు దశల్లో బ్యాలెట్ విధానంలో ఎన్నికలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల జాబితాల ఆధారంగా వార్డులు, గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాను ప్రస్తుతం రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.పంచాయతీ ఎన్నికలకు ప్రవర్తనా నియమావళి (కోడ్) ఈసారి కఠినంగా అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కాగా, కులగణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని విపక్షాలు ఎస్ఈసీని కోరాయి. ఃఅ రిజర్వేషన్లలను 42 శాతం పెంచాలని డిమాండ్ చేశాయి. అయితే ఈ అంశం తమ పరిధిలో లేదని.. సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లు ఖరారు చేస్తుందని ఎస్ఈసీ వెల్లడించారు.కాగా, రాష్ట్రంలో 540 గ్రామీణ మండలాల్లోని 12,966 గ్రామాల్లో 1,14,620 వార్డులు పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. వీటి జాబితాను పంచాయతీరాజ్ శాఖ తాజాగా ఈసీకి సమర్పించింది. గత ఎన్నికల్లో 535 మండలాల్లోని 12,732 గ్రామాల్లో ( మె?త్తం 1,13,152 వార్డులు) ఎన్నికలు జరిగాయి. గతంతో పోలిస్తే ఈసారి 5 మండలాలు, 234 గ్రామాలు, 1,468 వార్డులు పెరిగాయి. ఈసారి అత్యధికంగా నల్గొండ జిల్లాలో 868 గ్రామాల్లోని 7,482 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నాయి.

## పగలు భక్తుడి వేషం రాత్రి అసలు రూపం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ నల్గొండ, సెప్టెంబర్ 2:** ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాల్లో చోరీకి పాల్పడిన దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి బంగారం, వెండి ఆభరణాలతో పాటు హుండీలను కూడా స్వాధీనం చేశారు. 14 దేవాలయాల్లో వీరు దొంగతనాలకు పాల్పడ్డినట్లు పోలీసులు వెల్లడించారు.ఆ ఇద్దరు దొంగల తెలివే తెలివి.. ఉదయం పూట భక్తుల వేషం. రాత్రిపూట దేవాలయాల్లో చోరీలు. గడిచిన కొద్ది నెలలుగా ఉమ్మడి నల్గొండ జిల్లా పోలీసులకు పనిపెట్టిన ఆ ఇద్దరు గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాలను టార్గెట్ చేసుకున్నారు. ఎట్టకేలకు పోలీసులకు చిక్కి తమ ఘన కార్యాల గురించి పూసగుచ్చినట్టు చెప్పారు. నల్గొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి వీరి చేతివాటం గురించి వివరించారు.పగటి పూట భక్తుల వేషం గట్టి టార్గెట్ పెట్టుకున్న దేవాలయానికి వెళ్లి రెక్కీ చేయడం, రాత్రి పూట హుండీలను కొల్లగొట్టం పనిగా పెట్టుకున్న కత్తుల యాదయ్య, కత్తుల శివ అనే దొంగలు 14 దేవాలయాల్లో చోరీలు చేశాక పట్టుబడ్డారు. నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 3, కనగల్ మండలంలో3, నార్కెట్ పల్లి మండలంలో 2 దేవాలయాల్లో హుండీలను బద్దలు కొట్టారు

# మూడు కారణాలతోనే నక్సల్స్ జనంబాట

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ వరంగల్ సెప్టెంబర్ 2:** మావోయిస్టు పార్టీ కోవర్టులను హతం చేస్తుంటే... మరోవైపు మావోయిస్టులు పార్టీని వీడుతున్నారు. మావోయిస్టు పార్టీకి చెందిన ఏరియా కమిటీ సభ్యుడు బుజగుండ్ల అనిల్ ఆలియాస్ క్రాంతి కిరణ్ పోలీసులకు లొంగిపోయాడు. ఈయన సెంట్రల్ కమిటీ సభ్యులు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్, మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ అలియాస్ సోను దాదాల వ్యక్తిగత సహాయకుడిగా పనిచేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట వీళ్లిద్దరు లొంగిపోయారు. ఆనిల్ అలియాస్ క్రాంతి కిరణ్ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ఆర్షనపల్లి గ్రామానికి చెందిన వారు. అనిల్ తల్లిదండ్రులు ఇద్దరు అప్పటి పీపుల్స్‌వార్ గ్రూప్‌లో పనిచేసి ఇద్దరు మరణించారు. హైదారాబాద్‌లో ఎల్.ఎల్.బి. చివర సంవత్సరం చదువుతున్న సమయంలో మావోయిస్టు అనుబంధ సంస్థైన డి.ఎస్ఈయు విభాగంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు అధ్యక్షుడిగా పనిచేశాడు అనిల్. ఇదే సమయంలో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బడే చొక్కరావు ప్రోత్సహంతో 2021 సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో చేరాడు. పార్టీలో చేరిన అనిల్ కొద్ది రోజులు కేంద్ర కమిటీ సభ్యులు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న, కటకం సుదర్శన్ అలియాస్ అనందల వద్ద



వ్యక్తిగత సహాయకుడిగా పని చేశాడు. అనంతరం 2023లో పార్టీ ఆదేశాల మేరకు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం మడ్ ఏరియా కమిటీ సభ్యుడుగా బాధ్యతలు చేపట్టాడు. అక్కడే సెంట్రల్ కమిటీ సభ్యుడు, సెంట్రల్ రిజినల్ బ్యూరో కార్యదర్శి మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను అధ్వర్యంలో మావోయిస్టు పార్టీ ప్రచారకర్తగా 2023 నవంబర్ వరకు పని చేశాడు. మావోయిస్టు పార్టీ గత నెల జులైలో ఆనిల్‌ను తెలంగాణ రాష్ట్ర కమిటీలో ఏరియా కమిటీ సభ్యుడిగా నియమించింది. గత జులై 19న బీజాపూర్ జిల్లా పరిధిలోని సిమలదొడ్డి గ్రామ ఆటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో అనిల్ ప్రత్యక్షంగా పాల్గొన్నాడని సీపీ అంబర్ కిషర్ ఝా తెలిపారు. సీమల దొడ్డి ఎన్ కౌంటర్ తరువాత జులై చివరి వారంలో అనిల్ తిరిగి కేంద్ర కమిటీ సభ్యులు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్, మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ అలియాస్ సోను దాదాల వ్యక్తిగత సహాయకుడిగా చేరాడు. ఆగ్రనేతల ఆదేశాల మేరకు మావోయిస్టు పార్టీకి సంబంధించిన పత్రికల్లో కథనాలు, వ్యాసాలు, వీడియోలు, ఇంటర్‌నెట్ అనుబంధ కార్యకలపాలు నిర్వహించేవాడనీ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.మావోయిస్టు పార్టీలో రెండేళ్లకుపైగా పనిచేసిన అనిల్ గత కొద్ది రోజులుగా నరాలకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నారు. దీనికి తోడు మావోయిస్టు పార్టీకి ప్రజల నుంచి ఎదురౌవుతున్న వ్యతిరేకత, ప్రభుత్వం అందిస్తున్న పునరావాస పథకాలకు అకర్షితుడై జనజీవన స్రవంతి కలిసేందుకు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందనీ సీపీ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టు సభ్యుడు అనిల్‌పై ప్రభుత్వం నాలుగు లక్షల రూపాయల రివార్డు ప్రకటించిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రటించిన రివార్డును నాలుగు లక్షల రూపాయల చెక్కును లొంగిపోయిన అనిల్‌కు కమిషనర్ అందజేశారు.

# ఈ సారి ఫాంహౌస్ లు టార్గెట్...




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 2:** విశ్వనగరం హైదరాబాద్‌ను ఫ్యూచర్ సిటీగా మార్చడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్)ను ఏర్పాటు చేశారు. పదేళ్లుగా హైదరాబాద్ ఏటా నీటమునుగుతోంది. చిన్న వర్షం పడినా రోడ్లు జలమయమవుతున్నాయి. లోతట్లు ప్రాంతాలు నీటమునుగుతున్నాయి. ట్రాఫిక్ పద్మ వ్యూహాన్ని తలపిస్తోంది. ఈ తరుణంలో సీఎం చేవంత్‌రెడ్డి హైదరాబాద్ వరద సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు హైడ్రాను ఏర్పాటు చేశారు. ఏళ్లుగా ఆక్రమణకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను చెర విడిపించడమే లక్ష్యంగా హైడ్రా ఏర్పాటు చేశారు. నెల రోజులుగా హైడ్రా తన పని మొదలు పెట్టింది. హైడ్రా కమిషనర్‌గా నియమితులైన రంగనాథ్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఎవరి ఒత్తిడులకు తలొగ్గకుండా తన పని తాన చేసుకుపోతున్నారు. కోర్టులు కూడా చట్ట ప్రకారం ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రా బుల్డోజర్లు ఎప్పుడు ఎవరిపైకి వెళ్లాయో అన్న టెన్షన్ ఆక్రమణదారులను ఆందోళనకు గురిచేస్తోంది. గండిపేట జలాశయంలోని పలు అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చేశారు. పలువురు ఎమ్మెల్యేలు, వ్యాపార వేత్తల ఫామ్‌హౌస్‌లు, హోటళ్లు, స్పోర్ట్స్ కాంప్లెక్సులు నేలమట్టం చేశారు. తాజాగా.. హిమాయత్ సాగర్ జలాశయంలోని నిర్మాణాలపై ఫోకస్ పెట్టారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. ఇప్పటికే అనేకం వందల అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేశారు. హైడ్రాకు సీఎం రేవంత్ రెడ్డి స్వేచ్ఛ ఇవ్వడంతో అధికారులు ఎక్కడా తగ్గటం లేదు. ఎవ్వరినీ వదలకుండా కూల్చివేతల పర్వం కొనసాగిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి నివాసానికి కూడా నోటీసులు ఇచ్చారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని 13 చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నారు. దీంతో హైడ్రా తర్వాత టార్గెట్ హిమాయత్ సాగర్ జలాశయంగా తెలుస్తోంది. జలాశయంలోని నిర్మాణాలను కూల్చివేసేందుకు హైడ్రా అధికారులు సిద్ధమయ్యారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న నిర్మాణాలను గుర్తించే ప్రక్రియను జలమండలి, రెవెన్యూ అధికారులు చేపట్టారు. మొదటి దశలో కొందరు ప్రముఖుల ఫామ్‌హౌస్‌లు, ఇతర నిర్మాణాలు ఇందులో ఉన్నట్లు సమాచారం. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేతలతోపాటు ఇతర పార్టీలు, ప్రముఖుల బంగ్లాలు జలాశయం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తెలిసింది. వాటిల్లో పది భారీ నిర్మాణాలను ఇప్పటికే అధికారులు ఎంపిక చేశారు. అధికార పార్టీకి చెందిన ఓ సిట్టింగ్ ఎమ్మెల్యే ఫాంహౌస్‌తోపాటు మరికొందరు నేతల ఫామ్‌హౌస్‌లు తెరపైకి వచ్చాయి. వచ్చే సోమవారానికి ఈ కట్టడాలపై నివేదక పూర్తి చేసి కూల్చివేతలకు సిద్ధమైనట్లు తెలిసింది.హైదరాబాద్‌లోని అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్‌లో శుక్రవారం హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. రాంనగర్ చౌరస్తాలోని మణెమ్మ కాలనీలో నాలాను ఆక్రమించి నిర్మించిన పలు కట్టడాలను రెండు రోజుల క్రితం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. దీనిపై నివేదిక సమర్పించాలని జీహెచ్ఎంసీ రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. నిర్మాణాలు అక్రమమే అని తేలటంతో నేడు హైడ్రా అధికారులు కూల్చివేతలు ప్రారంభించారు. విక్రమ్ యాదవ్ అనే వ్యక్తికి చెందిన స్థలంలో అక్రమంగా కల్లు కాంపౌండ్ కొనసాగుతోందని స్థానికులు రెండు రోజుల క్రితం హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో స్పందించిన యంత్రాంగం అక్కడి కల్లును పారబోసి పూర్తిగా సామగ్రిని తొలగించి.. కూల్చివేతలు చేపట్టింది. ఫిర్యాదు చేసిన రెండు రోజుల్లోనే హైడ్రా చర్యలకు ఉపక్రమించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.